
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## కామాక్షితాయి సేవలో ప్రొఫెసర్ డాక్టర్ రాజేష్ శర్మ



**బుచ్చి ఆగస్టు 13 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి ని మేనేజింగ్ డైరెక్టర్ మా బాగ్లాముఖి జ్యోతిష్ రీసెర్చ్ సంస్థాన్ మరియు మైక్రోస్మాల్ మీడియం ఎంటర్ప్రైజెస్ మినిస్ట్రీ జాతీయ బోర్డు సభ్యుడు భారత ప్రభుత్వం, భారత ప్రభుత్వ విద్యామంత్రిత్వ శాఖ ప్రాంతీయ సలహా కమీటి చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ రాజేష్ శర్మ మంగళవారం స్వామి, అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కార్య నిర్వహణాధికారి ఆర్వభూమి వెంకట శ్రీనివాసులురెడ్డి అతిధులను, ఆలయ మర్యాదలతో స్వాగతించారు. శ్రీలక్ష్మి గణపతి స్వామి వారికి, శ్రీమల్లికార్జునస్వామి వారికి, శ్రీవల్లి దేవసేన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారికి కామాక్షితాయి వద్ద ప్రత్యేకంగా పూజలు చేయించారు. ఆలయ అర్చకులు అతిధులను శేష వస్త్రములతో సత్కరించి వేద ఆశీర్వచనం చేసి తీర్ద ప్రసాదాలు అందజేశారు. రాపూర్ యూనిట్ తెలుగుగంగ ప్రాజక్టు డిప్యూటి తహసిల్దారు టి ప్రదీప్, జొన్నవాడ గ్రామ విఆర్వో, విఆర్ఏ, బుచ్చిరెడ్డిపాళెం ఏఎస్ఐ తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర వేడుకల స్పూర్తితో వెలుగుతున్న కలెక్టరేట్



**నెల్లూరు అర్బన్, ఆగస్టు 13, ప్రభాతవార్త :** స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు నెల్లూరు కలెక్టర్ కార్యాలయం అన్ని ఏర్పాట్లతో సిద్ధమయింది. వేడుకల స్పూర్తితో మువ్వన్నెల విద్యుత్ వెలుగులతో కలెక్టర్ కార్యాలయాన్ని అందంగా అలంకరించారు. కాషాయం తెలుపు ఆకు పచ్చ రంగుల స్మరించే విధంగా విద్యుత్ లైట్లతో అలంకరించారు. గురువారం ఆగస్టు 15 ఉదయం జరిగే జాతీయ జెండా ఎగరవేత వందన స్వీకార అట్టహాసంగా చేసేందుకు అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు.

## నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తుల క్రయవిక్రయాలపై కఠిన చర్యలు




**నెల్లూరు కార్పొరేషన్, ఆగస్టు 13, ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్దేశించిన నిషేధిత కాలుష్య కారక ప్రమాణాలను నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో కఠినంగా అమలు చేస్తున్నామని అందులో భాగంగా కార్పొరేషన్ కమిషనర్ సూర్య తేజ ఆదేశాల మేరకు నగర వ్యాప్తంగా ప్లాస్టిక్ అత్పత్తుల క్రయవిక్రయాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య హెచ్చరించారు. మంగళవారం డాక్టర్ ఆధ్వర్యంలో నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తుల విక్రయాలపై స్థానిక స్టోన్ హౌస్‌పేట, పప్పులవీధి, రేబాల వారి వీధి ప్రాంతాల్లోని పలు దుకాణాల్లో తనిఖీలు నిర్వహించి ట్రేడ్ లైసెన్సులను పరిశీలించారు. వివిధ దుకాణాల నుంచి 200 వందల కేజీల నిషేధిత ప్లాస్టిక్ ను స్వాధీనం చేసుకుని దుకాణాల నిర్వాహకులను హెచ్చరించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ ఉత్పత్తుల విక్రయాలపై దాడులు నిర్వహించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు. నిషేధిత సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ విక్రయాలపై సమీప సచివాలయం లేదా కార్పొరేషన్ లో సమాచారం అందించాలని కోరారు. కాలుష్యకరమైన ప్లాస్టిక్ వినియోగంపై ప్రజలంతా అవగాహన పెంచుకోవాలని సూచించారు. ప్రతి ఒక్క వినియోగదారుడూ బాధ్యతగా వ్యవహరిస్తూ, వస్తువులను తెచ్చుకునేందుకు తమ వెంట జౌళి. నార, గుడ్డ సంచులను మాత్రమే ఉంచుకోవాలని డాక్టర్ కోరారు. శానిటేషన్ సూపర్వైజర్లు, ఇన్స్పెక్టర్లు, సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు

## క్రీడా ప్రాంగణం అభివృద్ధి చేస్తా : ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి



**విడవలూరు, ఆగషు 13, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో జరిగిన విద్యా కిట్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా మంగళవారం పాల్గొన్నారు. విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్కలతో ఉన్న బ్యాగులు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. పిల్లల చదవుల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. కోవూరు నియోజక పరిధిలో ప్రభుత్వ పాఠశాలల్లో ఏ అవసరం వచ్చినా ఎమ్మెల్యేగా తాను, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అందుబాటులో ఉంటామన్నారు. అదే విధంగా క్రీడా ప్రాంగణం అభివృద్ధి చేయాలని విద్యార్థులు కోరగా విద్యార్థుల విన్నపం పై ఎమ్మెల్యేగా సానుకూలంగా స్పందించారు. వీలలైనంత త్వరగా హైస్కూలులో క్రీడా ప్రాంగణం అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెడ్‌మాస్టర్ ఎం. రమేష్, అధ్యాపకులు శ్రీనివాస రావు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సంగం తహసిల్దారుని కలిసిన సూరా, ఆనం



**సంగం ఆగష్టు13 ప్రభాతవార్త :** సంగంకి నూతనంగా వచ్చి తహసిల్దారు సోమ్లానాయక్‌ని టిడిపి సీనియర్‌నాయకులు సూరా శ్రీనివాసులురెడ్డి, వెంగారెడ్డిపాళెం గ్రామ సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలుక కప్పి సత్కరించారు. అనంతరం వారు తహసిల్దారుకి మండలంలోని రెవిన్యూ సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని కోరారు.

## ఫోన్ చేయగానే స్పందించిన సోమిరెడ్డి

**మనుబోలు, ఆగష్టు 13, ప్రభాతవార్త :** మండలంలోని వడ్లపూడి పంచాయతీ గొట్లపాలెం గ్రామంలో ఆ గ్రామస్తులు మంగళవారం సాయంత్రం సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి ఫోన్ చేశారు. తమ గ్రామంలో మినీ వాటర్ స్కీమ్ మోటారు చెడిపోయిందని, ఫలి తంగా ఉదయం నుండి తాగునీరు లేక ఇబ్బంది పడుతున్నామని చెప్పారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 4గంటల వరకు మాత్రమే త్రీఫేజ్ కరెంట్ ఉంటుందని వివరించారు. సాయంత్రం4గంటలకు త్రీఫేజ్ కరెంట్ ఆపేశారని, కరెంట్ అధికారులతో మాట్లాడి రెండు గంటలు అదనంగా కరెంటు త్రీఫేజ్ ఇస్తేగ్రామాల్లో తాగునీటి సరఫరా అవుతుందని కోరారు. దీనిపై తక్షణమే స్పందించిన ఎమ్మెల్యేచంద్రమోహన్‌రెడ్డి ఏపీ ట్రాన్స్ కో ఎస్ఈ, ఏడీలతో మాట్లాడారు. వెంటనే పది నిమిషాల వ్యవధిలోనే త్రీఫేజ్ కరెంట్‌ను ఇప్పించారు. దీంతో గ్రామంలో రెండు గంటల పాటు తాగునీటి సరఫరా లభించిందని సోమిరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు చెప్తున్నట్లు గొట్లపాలెం గ్రామస్తులు తెలిపారు. ఫోన్ చేయగానే స్పందించిన ఎమ్మెల్యే సోమిరెడ్డికి మహిళలు ధన్యవాదాలు తెలిపారు.

## 78వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలకు సర్వం సిద్ధం





**నెల్లూరు అర్బన్, ఆగస్టు 13, ప్రభాతవార్త :** 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నెల్లూరు పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఆగస్టు 15వ తేది ఉదయం 9 గంటలకు జాతీయ జెండా ఎగరవేసి వందన స్వీకరణ చేస్తారని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ తెలిపారు. అనంతరం మంత్రివర్యుల సందేశం, ప్రజాప్రతినిధులు, సమరయోధులు, వివిధ రంగాలలో సేవలందించిన ప్రముఖుల పరిచయ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఉదయం 9.30 గంటలకు ప్రచార శకటాల ప్రదర్శన, 10 గంటలకు విద్యార్థినీ, విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు, 11 గంటలకు విశిష్ట సేవలందించిన అధికారులు, ఉద్యోగులు, సేవా సంస్థలకు ప్రశంసాపత్రాలు ప్రధానం చేస్తారన్నారు. వివిధ శాఖల ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శిస్తారని కలెక్టర్ తెలిపారు. పోలీసు పరేడు మైదానంలో జరిగే ప తా కా వి ష్క ర ణ కార్యక్రమానికి ప్రభుత్వ ఉద్యోగులు హాజరుకావాలని కలెక్టర్ కోరారు. అలాగే ఉదయం 7.30 గంటలకు కలెక్టరు కార్యాలయంలో జరిగే పతాకావిష్కరణ కార్యక్రమానికి కలెక్టర్ కార్యాలయ, కలెక్టరేట్‌లోని కాంపౌండ్, కార్యాలయ అధికారులు, సిబ్బంది హాజరుకావాలని తెలిపారు.

## సర్వ సాధారణంగా సర్వసభ



**విడవలూరు, ఆగష్టు 13, ప్రభాతవార్త:** మండలంలో సర్పంచులు, ఎంపీటీసులు కలిసికట్టుగా పంచాయతీల అభివృద్ధి కోసం పనిచేసుకుంటూపోవాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సర్వ సభ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలియజేశారు. అంతకముందు డిగ్రీ ఇంటర్ ప్రభుత్వ కాళాశాలను సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడుతూ మెగా డిఎస్సీపై తొలి సంతకం చేసిన నేపథ్యంలో ఉపాధ్యాయుల కొరత ఉండదు రాష్ట్ర అభిష్యత్తును దిశా నిర్దేశం చేసే శక్తి యువతకు ఉందన్నారు కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ అందజేశారు. కళాశాల వ్యవస్థాపకులు రామచంద్రారెడ్డి, వెంకటసుబ్బమ్మ విగ్రహాలను పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులకు విద్యా కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి మధుబాబు, ఎంఈఓ నాగాపద్మ, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. సుజాత, డాక్టర్ ఈశ్వర్, టిడిపి ముఖ్య నాయకులు చెముకుల కృష్ణ చైతన్య, మండలాధ్యక్షులు చెముకుల శ్రీనివాసులు, అడపాల శ్రీధర్ రెడ్డి, బెజవాడ వంశీ రెడ్డి, విజయభాన్ రెడ్డి ఆవుల వాసు, పాశం శ్రీహరి రెడ్డి, మాతూరు శ్రీనివాసరెడ్డి, చలంచర్ల కామేశ్వరమ్మ, భవాని, జనసేన నాయకులు గుడి హరికుమార్ రెడ్డి, దూది విజయ రాఘవన్, శ్రీధర్ నాయుడు, రాంప్రసాద్. పలు శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యువ వైద్యురాలిపై అఘాత్యానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి




**కావలి రూరల్, ఆగస్టు 13 ప్రభాతవార్త :** కొల్‌కత్తాలోని మెడికల్ కళాశాలలో డ్యూటీలో వున్న యువ లేడీ డాక్టర్ హమితధార్‌నాథ్‌పై పైశాచికంగా దాడి చేసి అఘాత్యానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐయంఎ) కావలి శాఖ గౌరవ సలహాదారు డాక్టర్ బెజవాడ రవికుమార్, ఉమెన్స్ డాక్టర్స్ వింగ్ అధ్యక్షురాలు డాక్టర్ పి. ఉషారాణి, పిక్ మిషన్ హెల్త్ అధ్యక్షురాలు డాక్టర్ వి. ఉషారాణిలు కోరారు. కావలి పట్టణంలోని రవి నర్సింగ్ హోమ్‌లో మంగళవారం ఐయంఎ కావలి పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పి. గోపి అధ్యక్షతన జరిగిన సమావేశంలో డాక్టర్లు మాట్లాడారు. కొల్‌కత్తాలో సెకండ్ ఇయర్ చదువుతున్న యువ వైద్యురాలిని కొంతమంది పైశాచికంగా అఘాత్యానికి పాల్పడి హత్యాయత్నం చేసిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ఈ విషయాన్ని భారత్‌దేశం మొత్తం, డాక్టర్లు ముక్తకంఠంతో ఖండించడం జరిగిందన్నారు. వైద్యులు ఎంతో మంది ప్రాణాలు కాపాడుతుంటే ఒక డాక్టర్ ప్రాణాలకు భద్రత లేకుండా పోయిందన్నారు. ప్రభుత్వాలు కూడా ఇలాంటివి పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపట్టాలన్నారు. కొవిడ్ సమయంలో దాదాపు 2 వేల మంది వైద్యులు వైద్య సేవలందిస్తూ ప్రాణాలు కోల్పోవడం జరిగిందన్నారు. వీరంతా వైద్య సేవలు అందించకుండా ఇళ్లలోనే వుంటే వీరంతా బతికేవారని కానీ ప్రాణాలను ఫణంగా పెట్టి ఎంతోమందిని కాపాడగలిగారన్నారు. అలాంటి డాక్టర్లపై దాడులు, హత్యాయత్నాలు చేస్తూ డాక్టర్లకు గిఫ్టులు ఈ విధంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. యువ డాక్టర్‌ని హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఐయంఎ డాక్టర్లు పాల్గొన్నారు.

## కావలి పట్టణానికి ఒక ప్రత్యేక గుర్తింపు తెస్తా !




**కావలి, ఆగస్టు 13 ప్రభాతవార్త :** వంద అడుగుల ఎత్తులో కావలి పట్టణ నడిబొడ్డున నెలకొల్పుతున్న జాతీయ జెండా స్థూపాన్ని, ప్రత్యేకతల్ని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి వివరించారు. కావలి పట్టణ టిడిపి నేతలు, పట్టణ ప్రముఖులతో మంగళవారం ఐ లవ్ యు కావలి సెల్ఫీ పాయింట్ దగ్గర ఎమ్మెల్యే మాట్లాడారు. ఆగస్టు 15వ తేదిన కావలికి గుర్తింపు తెస్తున్న వంద అడుగుల జాతీయ జెండాను ఆవిష్కరించడం జరుగుతుందన్నారు. కావలి నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరు ఈ ప్రదేశాన్ని సందర్శించేలా తీర్చిదిద్దామన్నారు. ఈ వంద అడుగుల జాతీయ జెండాతో పాటు ఐ లవ్ యు కావలి సెల్ఫీ పాయింట్‌లో మహనీయుల చిత్రపటాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు, జాతిపిత మహాత్మా గాంధీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరుకు చెందిన మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు, గానగంధర్వుడు ఎస్. పి. బాలసుబ్రమణ్యం చిత్రపటాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే జాతీయ గీతం రచయిత రవీంద్రనాథ్ ఠాగూర్, మా తెలుగు తల్లి గేయ రచయిత శంకరంబాడి సుందరాచారి, వందేమాతరం గీత రచయిత బకింగ్ చంద్రఛటర్జీ, మిసైల్ మ్యాన్ మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్, జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య, మొదటి తెలుగు ప్రధాని పి. వి. నరసింహారావు, భారతీయ సామాజిక కార్యకర్త జ్యోతిరావుపూలే, ప్రముఖ సంఘ సేవకురాలు మధర్‌థెరిస్సా చిత్రపటాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆంధ్ర రాష్ట్రం కోసం అశువులు బాసిన అమరజీవి పొట్టి శ్రీరాములు, భారతదేశ 4వ ఉపప్రధానమంత్రి డాక్టర్ బాబూ జగజ్జీవన్‌రామ్, మాజీ రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి ఫోటోలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కావలి అసెంబ్లీ నియోజకవర్గం ఏర్పడిన 1955 నుండి నేటి వరకు పనిచేసిన ఎమ్మెల్యేలు బత్తిన రామకృష్ణారెడ్డి, యల్లంపల్లి పెంచలయ్య, జి. సుబ్బులునాయుడు, గొట్టిపాటి కొండపనాయుడు, కలికి యానాదిరెడ్డి, పాతళ్ళపల్లి వెంగళరావు, వంటేరు వేణుగోపాలరెడ్డి, మాగంట పార్వతమ్మ, బీద మస్తాన్‌రావు, రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, దగుమాటి వెంకట కృష్ణారెడ్డిల ఫోటోలు ఏర్పాటు చేశారు. అంతేకాకుండా కావలి ప్రముఖ విద్యాదాత డాక్టర్ దొడ్ల రామచంద్రారెడ్డి, కావలి ప్రాంతానికి చెందిన ప్రముఖ సినీ నటులు రాజనాల కాలేశ్వరరావు తదితర ఫోటోలతో గ్యాలరీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గత టిడిపి ప్రభుత్వ పాలనలో ఆనాటి మంత్రి నారా లోకేష్ అమృత పథకం పైలాన్‌ను స్థాపించడం జరిగిందన్నారు. వైసిపి పాలనలో వైసిపి నేతలు రాత్రికి రాత్రి అమృత పథకం పైలాన్‌ను ధ్వంసం చేయడం జరిగిందన్నారు. వైసిపి నేతలు కూల్చిన చోటే కావలికి ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చేలా జాతీయ జెండాతో పాటు ఐ లవ్ యు కావలి స్థూపాన్ని నిర్మించడం జరిగిందన్నారు. కలర్‌ఫుల్ లైటింగ్‌తో వాటర్‌ఫాల్స్, సిట్టింగ్ పాయింట్‌తో కావలికి ఒక ఐకానిక్ ప్లేస్‌గా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. దీనివల్ల ప్రజల నుంచి మంచి స్పందన రావడం ఎంతో సంతోషంగా వుందన్నారు. కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి స్వీయ నిధులతో స్వీయ పర్యవేక్షణతో రూపొందించిన ఈ ప్రాంతం చర్చనీయాంశంగా మారింది.

## నారాయణలో 17న మూర్ఛ రోగులకు ప్రత్యేక క్లీనిక్




**నెల్లూరు, ఆగష్టు13, ప్రభాతవార్త, వైద్యం :** నగరంలోని నారాయణా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఈ నెల 17వ తేదిన ఉదయం 9 గంటల నుండిసాయంత్రం వరకు మూర్ఛ రోగులకు ఉచిత ప్రత్యేక వైద్యశిభిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆసుపత్రి సూపరిడెంట్‌డాక్టర్ హరిప్రసాద్ రెడ్డి తెలిపారు. ఇందుకు సంబందించిన వివరాలను మంగళవారం ఆసుపత్రిలోని వైద్యులతో కలసి గోడ పత్రికను అవిష్కరించారు. ఈ సందర్భంగా న్యూరాలజీ విభాగాదిపతి డాక్టర్ సంపత్ కుమార్‌తో కలసిడాక్టర్ హరిప్రసాద్ రెడ్డి మాట్లాడారు. మూర్ఛ రోగులు స్వేచ్ఛాయుత జీవితాన్ని గడపలేక, వివాహ జీవితంలోకి అడుగుపెట్టలేక మానసిక వేదనతో వుంటారన్నారు. తాము ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిభిరంలో ఖచ్చితమైన పరిక్షలనునిర్వహించి ఆధునిక వైద్యవిధానాలతో మూర్ఛవ్యాధిని నయం చేయడం జరుగుతుందన్నారు. మందులకు తగ్గని వ్యాధిగ్రస్తులకు శస్త్ర చికిత్స చేయడం ద్వారా రోగులు కోలుకునేలా చేస్తామన్నారు. ఆధునాతన పరికరాలైన 32ఛానల్ వీడియో, ఈఈజీ, 3 టెస్లా ఎంఆర్ వున్న న్యూరో ఫిజిలాజికల్ మానిటర్ లాంటి పరిక్షలతో ఖచ్చితంగావ్యాధిని నిర్ధారించి ఆపరేషన్ చేస్తామన్నారు. ఇప్పటికే 30 మందికి పైగా మూర్ఛ రోగులకు ఆపరేషన్లు విజయవంతంగాచేసి వారిని కోలుకునేలా చేసామన్నారు. ప్రస్తుతం ఏర్పాటు చేస్తున్న మూర్ఛ రోగుల ప్రత్యేక క్లీనిక్ లో అవసరమైనవారికి ఎంఆర్, ఈఈజి లాంటి పరిక్షలపై 30 శాతం రాయితీతో చేస్తామన్నారు. ఈహెచ్ఎస్, ఆరోగ్యశ్రీ ద్వారా పూర్తిగా సేవలుందిస్తామన్నారు. అవసరమైన వారు తమ ఆసుపత్రిలోని న్యూరాలజీ విభాగంలో సంప్రదించాలన్నారు. మరిన్ని సమాచారం కోరకు 96401 00555 నెంబర్‌లో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యూరాలజీహెచ్ఓడి డాక్టర్ సంపత్ కుమార్, సీనియర్ కన్సెల్‌టెంట్ డాక్టర్ సాయి కిరణ్, అడిషనల్ మెడికల్ సూపరిడెంట్‌డాక్టర్ హరీష్, డాక్టర్ అనూప, ఏజీఎం ఏసి శేఖర్ రెడ్డిలు వున్నారు.

## పి.యం.పీ అసోసియోషన్ ఆధ్వర్యంలో విద్యాసామాగ్రీ పంపిణీ



**నెల్లూరు, ఆగష్టు13, ప్రభాతవార్త, వైద్యం :** బుజబుజ నెల్లూరులోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల విదార్థులకు కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్(దీ పీఎంపీ అసోసియేషన్) ఆధ్వర్యంలో విద్యార్థులకువిద్యాసామగ్రి మంగళవారం పంపిణీ చేశారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పంపిణీ చేసిన ఈ కార్యక్రమానికిముఖ్య అతిధిగా 25వ డివిజన్ కార్పోరేటర్ బద్దేపూడి నరసింహగిరి మాట్లాడుతూ సమాజంలో పీ.ఎం.పీ అసోసియేషన్‌చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ఎంతో అభినందనీయమన్నారు. భారతదేశానికి స్వాతంత్రం రావడం వల్ల వాక్‌స్వాతంత్రమే కాదు, ఆర్థిక స్వాతంత్రం వచ్చిందని, విద్యా, వైద్యం, సంస్కృతి, ఆర్థికాభివృద్ధి, దేశ స్వాతంత్రం తర్వాతే మనకు లభించాయన్నారు. ఆ స్వాతంత్రాన్ని కాపాడుకునే భాధ్యత విద్యార్థులు, యువతపై వుందన్నారు. టిడిపిరాష్ట అధికార ప్రతినిధి జన్ని రమణయ్య మాట్లాడుతూ ఎందరో మహానుభావుల బలిదానం వల్ల మనకు స్వాతంత్రంలభించిందని దానిని కాపాడుకోవడం మన భాధ్యత అన్నారు. అనంతరం విద్యార్థులకు పెన్నులు, పెన్సిల్లు, ఎరాజెర్లు, పెన్సిల్ బాక్సులు, చాక్లెట్స్, బిస్కట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పి.యం.పీ గౌరవాధ్యక్షుడు అనుములజయప్రకాష్, రూడ్స్ ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ షేక్ రసూల్, పాఠశాల హెచ్‌యం శివకామేశ్వరీ, విశ్రాంత ఆర్టీసిఉద్యోగి సాయి, పి.యం.పీ నాయకులు శాఖవరపు వేణు గోపాల్, గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, దోద్దకరమేష్ తదితరులున్నారు.

## టిడ్కో గృహాల సముదాయంలో వైద్య పరీక్షలు



**కావలి, ఆగస్టు 13 ప్రభాతవార్త :** కావలి మున్సిపాల్టీ పరిధిలోని మద్దూరుపాడు టిడ్కో గృహాల సముదాయంలో మంగళవారం ఉచిత వైద్యశిబిరంను నిర్వహించారు. కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు డిప్యూటీ డియంఅండ్‌హెచ్‌వో బ్రిజిత సహకారంతో టిడిపి పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్‌బాబు ఆధ్వర్యంలో వైకుంఠపురం పిహెచ్‌సి సిబ్బంది వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రతి వారం టిడ్కో గృహాల సముదాయంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించి నివాసుతుల్ని వైద్య పరంగా ఆదుకోవాలని ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ఆదేశించడం జరిగిందని గుత్తికొండ తెలిపారు. ఇక్కడి నివాసుతులకు వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు ఉచితంగా మందులు అందజేశారు. టిడ్కో గృహాల నివాసితులు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు.

## విద్యార్ధులకు ఆటల పోటీలు



**మర్రిపాడు,ఆగస్ట్13,ప్రభాతవార్త :** మర్రిపాడు మండలం పోలిరెడ్డిపల్లి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో స్వంతత్ర్య దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరికృష్ణ సూచన మేరకు ఉపాధ్యాయుల సహకారంతో ఆంగ్ల ఉపాధ్యాయులు సి.హెచ్.వి.ఉమామహేశ్వర్‌రావ్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు , సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆట పాటలు మనోవికాసం, దేహదారుఢ్యం పెంపొందించుటకు ఎంతో సహాయపడతాయన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు తిరుపతి, సి.హెచ్.నర్శింహులు, విజయ్‌కుమార్, మస్తాన్‌ఖాన్, సుజాత, పిఇటి ఎ.బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మండల రెవెన్యూ సదస్సులు 16నుండి



**ఆత్మకూరు,ఆగస్ట్13,ప్రభాతవార్త :** ప్రభుత్వం గ్రామస్థాయిలో భూములకు సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరించేందుకు ఈనెల 16వ తేది నుండి సెప్టెంబర్ 30వరకు గ్రామసభలు నిర్వహిస్తామని స్థానిక తహిసల్దార్ వి.సుధీర్ తెలిపారు. 16వ తేదీ మండలంలోని బొటికర్లపాడు లో ఉదసపైఉయం 9నుండి 5గంటల వరకు దేవాలయం దగ్గర జరుగుతుందని, 17న పడకండ్ల పంచాయతీ ఆఫీసులో , 20న గండ్లవీడు, 21న నారంపేట, 23న నబ్బీనగరం, 24న పమిడిపాడు, 27న కనుపూరుపల్లి, 28న బండారుపల్లి,30న నువ్వురుపాడు, 31న జంగాలపల్లి , సెప్టెంబర్3న నాగులపాడు, 4న నెల్లూరుపాళెం, 5న వాసిలి, 6న బి.చిరువెళ్ళ , 10న చిరువెళ్ళకండ్రిక, 11న దేపూరు, 12న ఆరవేడు, 13న కరటంపాడు, 17నర బట్టేపాడు,19న మహిమలూరు, 21న ఆత్మకూరు తహసిల్దార్ కార్యాలయంలో గ్రామ సభలు నిర్వహిస్తామని తహసిల్దార్ సుధీర్ తెలిపారు.

## ప్రతి నివాసంలో జాతీయ జెండాను ఎగురవేయాలి..అదే మోడీ పిలుపు !

**కావలి, ఆగస్టు 13 ప్రభాతవార్త:** ప్రతి నివాసంలో జాతీయ జెండాను ఎగురవేయడంతో పాటు ప్రజలు జాతీయ జెండాను గౌరవిస్తూ తమ ప్రొఫైల్ ఫోటోను జెండాగా పెట్టుకోవాలని బిజెపి నేతలు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమం అని తెలిపారు. కావలి పట్టణ శ్రీ సాయి డిగ్రీ కళాశాల కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం హర్ ఘర్ తిరంగా అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ జిల్లా అధ్యక్షుడు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్, అంచిపాక కమల, అసెంబ్లీ కన్వీనర్ సి.వి.సి.సత్యం, పట్టణ అధ్యక్షుడు కుట్టుబోయిన బ్రహ్మానందంలు మాట్లాడారు. ఆజాద్ కా అమృత మహోత్సవంలో భాగంగా 2022 నుండి హర్ ఘర్ తిరంగా కార్యక్రమం దేశంలోని ప్రతి ఇళ్లలో జాతీయ జెండాను ఎగురవేయాలని భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు జరుగుతూ వుందన్నారు. ప్రతి ఇంట్లో జాతీయ జెండా ఎగురవేయాలన్నది ముఖ్యఉద్దేశమన్నారు. 78వ స్వాతంత్ర్యం జరుపుకుంటున్న సందర్భంగా ప్రజలు ప్రొఫైల్ ఫోటోను జెండాగా పెట్టుకోవాలన్నారు. జాతీయ భావాన్ని పెంపొందించి దేశభక్తిని రగిలింపజేయడమేనన్నారు. విద్యార్థి స్థాయి నుండి పిల్లలకు జాతీయ జెండా యొక్క విశిష్టత, స్వాతంత్ర పోరాటం, స్వాతంత్ర వీరుల త్యాగఫలం తెలియజేసే కార్యక్రమమన్నారు.ఈ సదస్సులో బిజెపి నేతలు పూనూరు మాధవిరెడ్డి, శివప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ వలి, మందా కిరణ్‌కుమార్, సవీంద్ర, షేక్ మస్తాన్, కోదూరు మురళి, అనిత, రాకేష్, మణిదీప్, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో గేదెకు అందిన వైద్యసేవలు



**వలేటివారిపాలెం ఆగస్టు 13, ప్రభాతవార్త :** మండలంలోని కూనిపాలెం రైతు వెంకటన రసింహం చూడిగేదెకు మంగళవారం ప్రసవం కష్టతరమైంది. నిండు నెలలుతో ఉన్న గేదె ప్రసవించలేక తీవ్ర ఇబ్బందిప డుతుంది. ప్రమా దంలో చిక్కుకుంది.ఈ విషయం తెలు సుకున్న పోకూరు డాక్టర్ వంశీ చాకచక్యంగా సకాలంలో వైద్యసేవలు అందించారు .ప్రమా దం నుంచి రక్షి ంచారు.దీంతో గేదె దూడకు జన్మనిచ్చింది. వివ రాల్లోకి వెళ్తే నరసింహకు చెందిన చూడిగేదెకు నెలలు నిండడంతో ప్రసవానికి ఇబ్బందిపడు తుంది.గర్బంలో దూడ తల పక్కకు తిరగడం,ముందుకాళ్ల గిట్టలు మడతపడి ఉండడంతో దూడను ప్రసవి ంచలేక అల్లాడుతుంది.ఈ విషయమై రైతు నరసింహం పోకూరు పశువైద్యశాల డా॥వంశీని సంప్రదించారు. ఆయన సమస్యను అవగాహన చేసుకొన్నారు.దాదాపు గంటసేపు శ్రమించి చాకచక్యంగా గర్భంలోని దూడ పొజిషన్‌ను ప్రసవానికి అనుకూలంగా మార్చారు.దీనితో ప్రసవం సజావుగా జరిగింది.దూడ జని ్మంచింది. తల్లిబిడ్డ(గేదె-దూడ) క్షేమంగా ఉన్నాయి. దీంతో రైతు డాక్టర్ వంశీకి కృతజ్ఞతలు తెలిపారు.లక్షరూపాయలు విలువచేసే గేదెను దూడను రక్షించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైద్యసహాయకులు కిరణ్,తిరున్, చౌదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ,ఎస్టీ కేసుపై డీఎస్పీ విచారణ

**మనుబోలు, ఆగష్టు13, ప్రభాతవార్త :** మండలంలోని కొమ్మలపూడి గ్రామానికి చెందిన ఎస్సీ,ఎస్టీ కేసును నెల్లూరు డీఎస్పీ జి.శ్రీనివాసరావు మంగళవారం సాయంత్రం విచారణ చేపట్టారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కొమ్మలపూడి గ్రామానికి చెందిన పాలెంపాటి సుబ్బరాయుడు ఫిర్యాదు మేరకు సోమవారం కేసు నమోదు చేశారు. ఈ కేసు విచారణకు డీఎస్పీ, సీఐ రాంబాబు, ఎస్సై అజయ్‌కుమార్ జాతీయ రహదారి పక్కన పొలం వద్ద విచారణ చేపట్టారు. సుబ్బరాయుడుకు హైవే పక్కన ప్రభుత్వం ఇచ్చిన పొలం ఉంది. సర్వేనెంబరు 23/2లో 11-84 సెంట్లు ఎస్టీలకు పట్టాలు ఇచ్చారు. ఆ భూమిని చందలూరు శ్రీనివాసులు, చందలూరు రఘురామయ్య, చందలూరు హరిబాబు అనువారు దౌర్జన్యంగా ఆక్రమించారు. అంతే కాకుండా వారిని దౌర్జన్యంగా మెడపట్టి బయటకు నెట్టారు. అంతటా మా గ్రామస్తుడు అయిన కే.ఉమామహేశ్వరరెడ్డి మా పొలం వద్దకు వచ్చి విచారించి మాకు మద్దతు తెలియజేశాడు. ఈ విషయం తెలుసుకున్న చందలూరు శ్రీనివాసులు మరికొంత మంది కత్తులతో తరుముకొని ఉమామహేశ్వరరెడ్డిపై దౌర్జన్యం చేయగా బైక్‌పై ఉమామహేశ్వరరెడ్డి మనుబోలు పోలీసు స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయడం జరిగింది. 6-08-2024న చందలూరు శ్రీనివాసులు, చందులూరు రఘురామయ్య మీడియా ముందు మా శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అసభ్యకరంగా, అవమానకరంగా కించపరుస్తూ మాట్లాడారు. నాకు ఈ విషయాన్ని ఇండ్లా తెలసి అనే వ్యక్తితో కలిసి మా పొలం వద్దకు వెళ్ళాము. దీనిపై ఆగ్రహించిన చందలూరు శ్రీనివాసులు, చందలూరు హరిబాబు, చందలూరు రఘురామయ్య, చందలూరు బాలకృష్ణ, చందలూరు శంకరయ్య అనే ఐదు మంది వ్యక్తులు నా కొడకల్లారా ఎక్కడికిరా వస్తున్నారంటూ కత్తుల, గొడళ్ళ, ఇనుపరాడ్లతో మమ్మల్ని చంపాలనే ఉద్దేశంతో కులం పేరుతో అవమానకరంగా దూషించారు. మేము ప్రాణభయంతో పరిగెత్తుకుని వెళ్లి వారికి దొరక్కుండా తప్పించుకుని వెళ్లి గ్రామ పెద్దలకు ఈ విషయం చెప్పాము. అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేయగా డీఎస్పీ కేసు నమోదు చేసి మంగళవారం సాయంత్రం విచారణ చేపట్టారు.

## నేడు ప్రభుత్వ జూనియర్ కాలేజీకి ఎమ్మెల్యే సోమిరెడ్డి రాక

**మనుబోలు, ఆగష్టు 13, ప్రభాతవార్త :** చెన్నై- కలకత్తా 16వ జాతీయ నెంబరు రహదారి పక్కన వీరంపల్లి రోడ్డు వద్ద ప్రభుత్వ జూనియర్ కాలేజీకి బుధవారం ఉదయం 11గంటలకు సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విచ్చేస్తున్నారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీలోని ఇంటర్ విద్యార్థులకు సోమిరెడ్డి చేతుల మీదుగా ఉచితంగా బుక్స్ పంపిణీ చేయనున్నారని ప్రిన్సిపాల్ వేణుగోపాల్ తెలిపారు. మొదటి సారిగా కాలేజీకి వస్తున్న సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇక్కడ ప్రభుత్వ జూనియర్ కాలేజీని 2017లో వ్యవసాయమంత్రిగా ఉన్న సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మంజూరు చేయించి నిర్మాణానికి కోటి రూపాయలు నిధులు కేటాయించారు. సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి కృషి ఫలితంగానే ఇక్కడ పేద విద్యార్థులకు ప్రభుత్వ జూనియర్ కాలేజీ వసతి లభించిందని ప్రిన్సిపాల్ తెలిపారు. అప్పుడు మంత్రి హోదాలో 2017లో శంకుస్థాపనకు వచ్చిన సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి నేడు శాసనసభ్యుల హోదాలో తమ కాలేజీకి రావడం చాలా ఆనందంగా ఉందని ఆయనకు ఈ సందర్భంగా ఘన స్వాగతం పలుకుతామని చెప్పారు.

## ఫోన్ చేయగానే స్పందించిన సోమిరెడ్డి

**మనుబోలు, ఆగష్టు 13, ప్రభాతవార్త :** మండలంలోని వడ్లపూడి పంచాయతీ గొట్లపాలెం గ్రామంలో ఆ గ్రామస్తులు మంగళవారం సాయంత్రం సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి ఫోన్ చేశారు. తమ గ్రామంలో మినీ వాటర్ స్కీమ్ మోటారు చెడిపోయిందని, ఫలితంగా ఉదయం నుండి తాగునీరు లేక ఇబ్బంది పడుతున్నామని చెప్పారు. ఉదయం 9నుంచి సాయంత్రం 4గంటల వరకు మాత్రమే త్రీఫేజ్ కరెంట్ ఉంటుందని వివరించారు. సాయంత్రం4గంటలకు త్రీఫేజ్ కరెంట్ ఆపేశారని, కరెంట్ అధికారులతో మాట్లాడి రెండు గంటలు అదనంగా కరెంటు త్రీఫేజ్ ఇస్తే గ్రామాల్లో తాగునీటి సరఫరా అవుతుందని కోరారు. దీనిపై తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే చంద్రమోహన్‌రెడ్డి ఏపీ ట్రాన్స్‌కో ఎస్ఈ, ఏడీలతో మాట్లాడారు. వెంటనే పది నిమిషాల వ్యవధిలోనే త్రీఫేజ్ కరెంట్‌ను ఇప్పించారు. దీంతో గ్రామంలో రెండు గంటల పాటు తాగునీటి సరఫరా లభించిందని సోమిరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు చెప్పున్నట్లు గొట్లపాలెం గ్రామస్తులు తెలిపారు. ఫోన్ చేయగానే స్పందించిన ఎమ్మెల్యే సోమిరెడ్డికి మహిళలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ప్రమాదంలో యువకుడు మృతి



**వలేటివారిపాలెం ఆగస్టు 13, ప్రభాతవార్త :** మండలంలోని బొంతవారిపాలెం హెరిటేజ్ సమీపంలో నేషనల్ హైవే దగ్గర సోమవారం రాత్రి 11గ॥ సమయంలో జరిగిన రోడ్డుప్రమాదంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఎం.పృధ్వీచంద్ర (27) మృతిచెందారు. కందుకూరుకి చెందని మృతుడు తన బైక్‌పై వెంకట రామభూప ాల్‌చౌదరిని వెనుక కూర్చొ బెట్టుకొని అత్తంటివారిపాలెంలో జరుగుతున్న తిరుణాళ్లకు బయలు దేరారు. మార్గమద్యంలో ఎదురుగా వస్తున్న వాహనాలను తప్పించబోయి బైక్ అదుపు తప్పింది. దీంతో ప్రమాదం జరిగింది. ఈ సంఘటనలో పృధ్వీచ ంద్రకి తలకి బలమైన గాయాలవడంతో మృతిచెందారు.చౌదరికి స్వల్పగాయాలైనాయి.ఈ మేరకు మృతుని తండ్రి మల్లికార్జున్ వలేటివారిపాలెం పోలీసులకు పిర్యాదుచేశారు.పోలీసులు కేసునమోదుచేసి దర్యాప్తుచేస్తున్నారు.

## ఆదరణ కేంద్రంలో ఆహారపొట్లాల పంపిణి



**బిట్రగుంట, ఆగష్ట్ 13, ప్రభాతవార్త :** బోగోలు మండలం ముంగమూరు భవాని ఎడ్యుకేషనల్ సొసైటి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఆదరణ కేంద్రంలో మంగళవారం విశ్వనాధరావుపేటకు చెందిన సురేష్ తల్లి ఆరవ వర్ధంతి సందర్భంగ ఈనాధలకు ఆహారపొట్లాలు,స్వీట్లు పంపిణిచేశారు. ఈ కార్యక్రమంలో బిఎంఆర్ యువసేన అధ్యక్షులు షమీవుల్ల మాట్లాడుతు సురేష్ కుటుంభసభ్యులు గత ఇరవై సంవత్సరాల నుండి కుష్టురోగులకు తమ సహాయసహకారాలు అందిస్తున్నారని అదేవిదంగ సురేష్ తల్లి వర్ధంతిని పురష్కరించుకొని ఆదరణ కేంద్రంలో ఆహార పొట్లాలు స్వీట్లు పంపిణిచేయడం హర్షించదాయకమాన్నారు. ఈకార్యక్రమంలో ఆదరణ కేంద్రం డైరెక్టర్ కె సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

## ఒట్టూరు మోడల్ స్కూలులో అవయవ దాన దినోత్సవం




**కావలి, ఆగస్టు 13 ప్రభాతవార్త :** ప్రపంచ అవయవ దాన దినోత్సవం సందర్భంగా ఒట్టూరు ఎపి మోడల్ స్కూలులో కావలి రోటరీ క్లబ్, రెడ్‌క్రాస్‌ల ఆధ్వర్యంలో మంగళవారం అవయవ దానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో 400 మంది విద్యార్థులకు రెడ్‌క్రాస్ రక్త కేంద్రం సహకారంతో ఉచిత రక్తగ్రూపు నిర్ధారణ పరీక్షలు, అగర్వాల్ ఐ క్లీనిక్ వారి సహకారంతో కంటి చూపు పరీక్షలు నిర్వహించారు. ఈ సదస్సులో పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్.ఇందిరా అనిల్‌కుమారి, ఎన్‌సిసి అధికారి సి.హెచ్.జయరాం, రోటరీ క్లబ్ అధ్యక్షురాలు ఎస్.స్వర్ణలత, కార్యదర్శి మొగల్ సలీంబేగ్, సభ్యులు డాక్టర్ కె.మాధవరెడ్డి, చెన్నంశెట్టి దినేష్, రెడ్‌క్రాస్ సిబ్బంది పద్మావతి, శేషమ్మ, వెంకటేశ్వరరెడ్డి, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధ్వజస్థంబ ప్రతిష్టకు ఎంఎల్ఎ కు ఆహ్వానం



**బిట్రగుంట,ఆగష్ట23,ప్రభాతవార్త :** బోగోలు మండలం విశ్వనాధరావుపేట పంచాయతి రామస్వామిపాళెం గ్రామంలో శివాలయంలో నూతనంగ ధ్వజస్థంబం,నవగ్రహాలు,అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపనకు ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు బత్తుల రవిచంద్ర మంగళవారం కావలి ఎంఎల్ఏ దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేశాడు.ఈనెల 30తేదిన జరిగే ఈకార్యక్రమంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ,గ్రామ వార్డు సచివాలయాలశాఖ మంత్రి డోల బాలవీరాంజనేయస్వామితో పాటు కావలి ఎంఎల్ఏ దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డి కూడా పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు.

## సూపర్‌వైజర్లు, ఎన్యుమరేటర్లకు శిక్షణా కార్యక్రమం




**ఇందుకూరుపేట, ఆగష్టు 13, ప్రభాతవార్త :** ఇందుకూరిపేట, తోటపల్లిగూడూరు మండలాల 21వ అఖిల భారత పశుగణనపై సూపర్‌వైజర్లు, ఎన్యుమరేటర్లకు సమీక్ష సమావేశం ఇందుకూరుపేటలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ప్రాంతీయ పశువైద్యశాల ఏడీ డాక్టర్ మురళీకృష్ణ హాజరై మాట్లాడుతూ ఈ సమావేశంలో రాబోయే సెప్టెంబర్ ఒకతో తేదీ నుండి జరుగు 21వ జాతీయ పశుగణన మీద సూపర్‌వైజర్లు, ఏన్యుమరేటర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పశుభీమాపై సమీక్ష, మినీ గోకులంలో పురోగతి పశు కిసాన్ కార్డుల పంపిణీ వ్యాధి నిర్మూలన టీకాలు ఈనెల 20వ తేదీ నుండి జరుగు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తదితర వాటిపై సమీక్ష నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రస్తుత శాఖ అధికారి డాక్టర్ వి.కోటేశ్వరరావు, నెల్లూరు డివిజన్ డిప్యూటీ డైరక్టర్ డాక్టర్ నాగమణి, నోడల్ ఆఫీసర్ డాక్టర్ మంజునాథ్, రెండు మండలాల డాక్టర్లు అస్లాం, హరిబాబు, నరేష్, శ్రీనివాసులు, ప్రవీణ్‌కుమార్, ప్రసాద్, రవి, పారా సిబ్బంది, డిప్యూటీ సహాయకులు, గోపాలమిత్రలు పాల్గొన్నారు.

## గ్రంధాలయంలో ఆజాదికా అమృత్ మహోత్సవ్ వేడుకలు



**ఉలవపాడు, ఆగష్టు 13, ప్రభాతవార్త :** ఉలవపాడు శాఖా గ్రంధాలయంలో ఆజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా స్వాతంత్ర్య సమర యోధుల త్యాగఫలాలను స్మరించుకుంటూ విద్యార్థులతో మంగళవారం ప్రతిజ్ఞ చేపించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విద్యార్థులను పంపించి సహకరించిన సెయింట్ పీటర్స్ యాజమాన్యం డి.రత్నకుమార్, డి.డేవిడ్ అన్నదమ్ముల ఇద్దరికి గ్రంధపాలకుడు దాసరి కోటేశ్వరరావు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎంపిడిఒ బాధ్యతల స్వీకరణ



**బిట్రగుంట,ఆగష్ట్13,ప్రభాతవార్త :** బోగోలు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగ ఎవి సుబ్బారావు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు ఎన్నికల షెడ్యూల్ విడుదల కాగానే ఈయనను ప్రకాశం జిల్లాకు బదిలి చేయడం తెలిసిందే తిరిగి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు మరల బోగోలు మండలంలో పదవి బాధ్యతలు చేపట్టారు. బాద్యతలు చేపట్టినన ఎంపిడిఒను పంచాయతి, సచివాలయ కార్యదర్శులు మర్యాదపూర్వకంగ కలిసి అభినందనలు తెలిపారు.

## ముంగమూరులో పోలేరమ్మ పొంగళ్లు



**బిట్రగుంట, ఆగస్టు 13 ప్రభాతవార్త :** బోగోలు మండలం ముంగమూరు గ్రామంలో మంగళవారం గ్రామ పోలేరమ్మ ఉత్సవాలలో భాగంగా మంగళవారం పొంగళ్లను నిర్వహించారు. అత్యంత భక్తిశ్రద్దలతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బంధుమిత్ర సమేతంగా పాల్గొన్నారు. పోలేరమ్మ గుడి మూడవ వార్షికోత్సవం సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో, పూలతో సుందరంగా అలంకరించారు.

## పూర్వ విద్యార్థి అశోక్ మృతికి సంతాపం



**కావలి రూరల్, ఆగస్టు 13 ప్రభాతవార్త :** కావలి వెంగళరావునగర్‌లోని మున్సిపల్ ఉన్నత సిబిఎస్ఇ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థి తన్నీరు అశోక్ టైల్స్ పనికి వెళ్లి విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందడంతో మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సయ్యద్ హయ్యూల్ హయ్యూమ్ ఆధ్వర్యంలో పాఠశాలలో తన్నీరు అశోక్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ అశోక్ మంచి ప్రవర్తన కలిగి మంచి భవిష్యత్ వున్న విద్యార్థి అని తెలిపారు. చదువుకూంటూ కూలి పనులకు వెళ్లే వాడన్నారు. చదువుకునే వయసులో కళాశాలకు వెళ్లి వుంటే ప్రమాదం వుండేది కాదని తెలిపారు. అశోక్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు బి.శాంతికుమారి, బి.శార్వాణి, కె.ఎస్.అంజాద్‌ఆలీ, షేక్ సాబీరాబేగం, ఐ.శ్రీనివాసులు, ఎ.శ్రీలక్ష్మి, కె.విజయలక్ష్మి, బి.సుమన, ఎ.వి.సుబ్బయ్య, కె.ఏసురత్నం, ఎన్‌సిసి ఆఫీసర్ టి.కొండారెడ్డి, విద్యార్థులు పాల్గొని అశోక్ పవిత్ర ఆత్మకు శాంతిచేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు.

## బ్లెస్ట్ హోమ్‌ను సందర్శించిన టివిఎస్ ట్రస్ట్ చైర్మన్ తోట



**కావలి రూరల్, ఆగస్టు 13 ప్రభాతవార్త :** మీ కోసం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రాయపాటి దిలీప్‌కుమార్ సారథ్యంలో నిర్వహిస్తున్న బ్లెస్ట్ హోమ్‌ను మంగళవారం టివిఎస్ మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తోట వెంకటేశ్వర్లు సందర్శించారు. హోమ్‌లోని పేద విద్యార్థినీ, విద్యార్థులకు నైపుణ్యాలు, కెరీర్ గైడెన్స్‌కు సంబంధించి సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థుల వ్యక్తిగత భవిష్యత్,వారి లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. ఆ లక్ష్యాల సాధనకై భవిష్యత్ కార్యాచరణ సిద్ధం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లెస్ట్ హోమ్ నిర్వాహకులు రాయపాటి దిలీప్‌కుమార్, చాచగిరి బాబ్జి, విద్యార్థుల సంరక్షులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అనారోగ్యం బారీన పడిన మహిళకు ఎంఎల్ఏ చేయూత



**వరికుంటపాడు,ఆగస్ట్13,ప్రభాతవార్త :** వరికుంటపాడు పంచాయతిలోని ఎస్‌టి కాలనీలో జీవిస్తున్న ఓమహిళ తీవ్ర అనారోగ్యంతో భాదపడుతున్న విషయం తెలుసుకున్న ఉదయగిరి శాసనసభ్యుడు కాకర్ల సురేష్ వెంటనే స్పందించి ఆమెకు తక్షణ సాయంగ 10వేల రూపాయలను అందజేశారు. ఎస్‌టి కాలనీకి చెందిన లీల అనే మహిళ తీవ్ర అనారోగ్యానికి గురైందని సోషల్ మీడియాలో వైరల్‌కాగ అమెరికాలో వున్న ఎంఎల్ఏ కాకర్ల కంజ్యూమర్ రైట్స్ ప్రొడక్షన్ ఫోరం నియోజకవర్గ అధ్యక్షులు మేకపాటి మాల్యాద్రినాయుడు ద్వార నగదును పంపడంతోపాటు ఆమె సంతానం నలుగురు చిన్నారులకు అండగ వుంటానని తెలిపారు.ఫోరం సభ్యులు బాదితురాలి నివాసానికి వెళ్ళే సమయానికి ఆమె పరిస్థితి మరీక్షీణించడంతో 108ద్వార ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.ఈకార్యక్రమంలో టిడిపి నేత పొద మాధవరావు,ఫోరం ఇసి మెంబర్ చల్లగాలి వెంకటమోహన్ తదితరులు వున్నారు.

## 120మందికి ఉచిత కంటివైద్య పరీక్షలు



**వరికుంటపాడు,ఆగస్ట్13,ప్రభాతవార్త :** మండలంలోని తూర్పు చెన్నపల్లి గ్రామంలో ఆదర్శ స్వఛ్ఛందసేవా సంస్థ ఆద్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరాన్ని మంగళవారం నిర్వహించా రు. ఈ శిభిరంలో 120మందికి కంటి పరీక్షలు నిర్వహి ంచడమే కాకుండ 60మందికి ఉచితంగ మందులను అందజేశా రు. ఈసందర్భంగ సంస్థ అధ్యక్షుడు బక్కా ఆదెయ్య మాట్లాడుతు సంస్థద్వార ప్రజలకు సేవచేయాలన్న ఉద్దేశ్యంతో తిరుపతిలోని అమెరికన్ లేజర్ ఐహాస్పిటల్ వారిని సంప్రదించడంతో వైద్యబృందం డాక్టర్ కేషవ్,కృష్ణవేణి,స్వర్ణకుమార్ బృంద కంటివైద్య పరీక్షలు నిర్వహించారని తెలిపారు.ఈసందర్భంగ ఆదెయ్యను గ్రామస్తులతోపాటు వివిధ సంస్థల సభ్యులు అభినందించారు.ఈకార్యక్రమంలో లార్డ్ స్వఛ్ఛందసేవాసంస్థ చైర్మన్ నూనె ప్రసాద్,మాజి బిపియం గడుకూటి కొండయ్య,స్థానికుడు గొల్లపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేయడం.. ప్రాణదానంతో సమానం



**కోవూరు,ఆగస్టు 13 ప్రభాతవార్త :** రక్తదానం చేయడం.. ప్రాణదానంతో సమానమని, నేటి యువత ఇటువంటి మంచి కార్యక్రమంలో పాల్గొనడం అభినందనీయమని జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి అన్నారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలో మురారి మనోజ్‌కుమార్ జయంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నూతనంగా మంగళవారం మురారి మనోజ్‌కుమార్ సేవా సమితి ఏర్పాటు చేసి దాని ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం, పేదలకు బట్టలు పంపిణీ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనోజ్‌కుమార్ జయంతి సందర్భంగా వారి తండ్రి వెంకటశేషయ్య సేవా సమితిని ఏర్పాటు చేసి ఇటువంటి సామాజిక సేవా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా ప్రస్తుత పరిస్థితుల్లో రక్తదాన కార్యక్రమాలను నిర్వహించడం ఇతరులకు స్ఫూర్తిదాయకమన్నారు. రానున్న రోజుల్లో ఈ సంస్థ మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. టీడీపీ సీనియర్ నాయకులు జి. శ్రీధర్‌నాయుడు మాట్లాడుతూ మనోజ్‌కుమార్ చాలా మంచి యువకుడని, విద్యుత్ వైర్లు ఆయనను చిన్న వయస్సులోనే బలిగొనడం ఆ కుటుంబానికి తీరని లోటన్నారు. ఆయన తండ్రి ఇటువంటి మంచి కార్యక్రమాలను చేపట్టడం మంచి పరిణామం అన్నారు. గ్రామ సర్పంచ్ లక్ష్మీకుమారి మాట్లాడుతూ ఈ సేవా సమితి ద్వారా పేద ప్రజలకు మేలు జరుగుతుందని ఆకాంక్షించారు. మురారి వెంకటశేషయ్య మాట్లాడుతూ తమ కుమారుడు జయంతి సందర్భంగా ఈ సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో తమ సేవా సమితి ద్వారా మరిన్ని కార్యక్రమాలను చేపట్టేలా పేద ప్రజల కోసం అండగా ఉంటుందన్నారు. తమ కుటుంబ సభ్యులతో చర్చించి ఈ సమితిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోషా, నేతలు శివకుమార్, మల్లికార్జున, అశోక్, అంకోజీ, విజయ్‌కుమార్, రవి, వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

## సమిష్టి కృషితో పంద్రాగస్టు వేడుకలు విజయవంతం చేయాలి



**కోవూరు,ఆగస్టు 13 ప్రభాతవార్త :** కోవూరులోని తాలూకా కార్యాలయ ప్రాంగణంలో ఈ నెల 15వ తేది కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్న పంద్రాగస్టు వేడుకలను సమిష్టి కృషితో పూర్తిస్థాయిలో విజయవంతం చేసేలా చొరవ తీసుకోవాల్సిన అవసరం ఉందని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం ఈ వేడుకలకు సంబంధించి ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పీడీలు, ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్‌లు, టీడీపీ సీనియర్ నాయకులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలిసారిగా నిర్వహించనున్న ఈ వేడుకలను ప్రైవేట్, ప్రభుత్వ భాగస్వామ్యంతో నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్‌లు కూడా వచ్చిన ఇటువంటి మంచి అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. నెల్లూరు పరేడ్ గ్రౌండ్‌లో జరుగుతున్న వేడుకలకు దీటుగా ఈ కార్యక్రమాలను నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతి పాఠశాల ఈ వేడుకల్లో భాగస్వాములు కావాలన్నారు. ఒక ప్రణాళికా బద్ధంగా ఈ వేడుకలను విజయవంతం చేసేలా సమిష్టి కృషి అవసరమని ఎంఈవో రహీమ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏయే పాఠశాల ఏయే నిత్య ప్రదర్శనలు ఏర్పాటు చేస్తుంది అనే విషయాలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి-2 వై. చెంచులక్ష్మమ్మ, నల్లపరెడ్డి సురేష్‌రెడ్డి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ మాజీ సభ్యులు ముసలి సుధాకర్, తదితరులు ఉన్నారు.

## వెన్నుతీత దశలో ఉన్నప్పుడు ఎరువులు వేయనవసరం లేదు



**కోవూరు,ఆగస్టు 13 ప్రభాతవార్త :** వ్యవసాయం సాగు చేసే రైతులు ప్రస్తుతం పైరు వెన్నుతీసే దశలో ఉందని, ఈ దశలో పైరుకు ఎలాంటి ఎరువులను వేయనవసరం లేదని సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత తెలిపారు. కోవూరు మండలం వేగూరు గ్రామంలో కేఎన్ఎం 1638, ఎంటీయూ 1010 రైతులు సాగు చేసిన వరి పొలాలను మంగళవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడుతూ ఎక్కడైనా ఆకుముడత, మోమి పిప్పి , రెక్కల పురుగులు కనిపించినట్లయితే సుంకు రాకముందు వేప నూనె పిచికారి చేయాలని సూచించారు. పైరు పూత దశలో ఉన్నప్పుడు పిచికారి కార్యక్రమాన్ని మధ్యాహ్నం సమయంలోనే చేసుకోవాలన్నారు. ప్రస్తుతం సాగు చేసిన ఎంటీయూ 1010 రకం దోమకు తట్టుకుంటుందని, ఈ దశలో తొందరపడి క్రిమి సంహారక మందులు పిచికారి చేయరాదన్నారు. ప్రస్తుతం వ్యవసాయం సాగు చేస్తున్న కౌలు రైతులు తప్పనిసరిగా కౌలు గుర్తింపు కార్డులు పొందాలన్నారు. దీనికి సంబంధించిన వివరాలను సంబంధిత గ్రామాల్లోని రెవెన్యూ అధికారుల దగ్గర పొందాలని మండల వ్యవసాయ అధికారిణి ఇందిరావతి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు సుభాషిణి, రైతులు ఉన్నారు.

## రక్తదాన శిబిరం విజయవంతం



**కోవూరు,ఆగస్టు 13 ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామంలో మంగళవారం నోవా బ్లడ్ బ్యాంక్ సహకారంతో మనోజ్‌కుమార్ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరం పూర్తిగా విజయవంతం అయింది. ఈ సందర్భంగా మనోజ్‌కుమార్ స్నేహితులు, బంధుమిత్రులు, గీతాంజలి కళాశాల విద్యార్థులు ప్రత్యేకంగా చొరవ తీసుకుని ఈ శిబిరంలో పెద్ద ఎత్తున రక్తదానం చేశారు. ఈ సేవా సమితి ప్రారంభించిన రోజే ఇటువంటి సామాజిక సేవా కార్యక్రమాలకు పూనుకోవడం పట్ల గ్రామస్తులు వెంకటశేషయ్య కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా 76 యూనిట్ల రక్తాన్ని నోవా బ్లడ్ బ్యాంక్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు గూటూరు శ్రీధర్‌నాయుడు, మురారి వెంకటశేషయ్య, గ్రామ సర్పంచ్ లక్ష్మీకుమారి, ఉపసర్పంచ్ మోషా, నేతలు శివకుమార్, విజయ్, మల్లికార్జున, అశోక్, అంకోజీ, రవి, వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యేచే సచివాలయం ప్రారంభోత్సవం నేడు



**కోవూరు,ఆగస్టు 13 ప్రభాతవార్త :** కోవూరు మండలం లేగుంటపాడు గ్రామ పంచాయతీ ఆవరణలో 35 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని , వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన వాటర్ ప్లాంట్‌ను బుధవారం కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన మాట్లాడుతూ 39 లక్షల వ్యయంతో నిర్మాణం చేపట్టనున్న రక్షిత నీటి పథకానికి , 10 లక్షల వ్యయంతో నిర్మాణం చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణానికి కోవూరు ఎమ్మెల్యే చేతుల మీదుగా శంకుస్థాపన చేపట్టనున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి టీడీపీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, బీజేపీ, జనసేన నేతలు తప్పక హాజరు కావాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## పొగాకు బారన్ రిజిస్ట్రేషన్ 28నుండి ప్రారంభం



**మర్రిపాడు,ఆగస్ట్13,ప్రభాతవార్త :** పొగాకు బ్యారన్ రిజిస్ట్రేషన్ ఆగస్ట్ 28నుండి ప్రారంభమవుతాయని పొగాకుబోర్డ్ చైర్మెన్ సి.హెచ్.యశ్వంత్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం చైర్మెన్, వైస్‌చైర్మెన్‌లు మండలంలోని డిసిపల్లి పొగాకు వేలం కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం పొగాకు వేలం ప్రక్రియను పరిశీలించి పొగాకు రైతులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా యశ్వంత్‌కుమార్ మాట్లాడుతూ 2024 పంటకాలానికి పొగాకు బోర్డ్ ఆంధ్రప్రదేశ్ 142మిలియన్‌కిలోలు పొగాకు పండించడానికి అనుమతించింది. రైతులు దాదాపు 200మిలియన్ కిలోలకు పైగా పొగాకు పండించారు. అనుమతించిన పొగాకు అధికంగా పండించిన పొగాకు కూడా ఎటువంటి అపరాధ రుసుము లేకుండా అమ్ముకొనుటకు పొగాకు బోర్డు అనుమతించిందని, వచ్చే పంట కాలానికి అనగా 2024-25 పంట కాలానికి ఆంధ్రప్రదేశ్ లో 167 మిలియన్ కిలోలు పొగాకు పండించడానికి అనుమతించారు. తేలిక నేలలు (ఎస్‌ఎల్‌ఎస్)కు బ్యారన్ 427కిలోలు పొగాకు పండించడానికి అనుమతించింది. బారన్‌రిజిస్ట్రేషన్ ఈనెల 28నుండి ప్రారంభమవుతాయన్నారు. ప్రపంచంలో ప్రతి దేశంలో పొగాకు అధికంగా పండించడం వలన వచ్చే పంట కాలంలో పొగాకు డిమాండ్ ఎంతవరకు ఉంటుందో చెప్పలేమని, గత మూడు సంవత్సరాల పొగాకు ధరలను చూసి అధిక పొగాకు ను పండించవద్దని పొగాకు బోర్డ్ అనుమతి మేరకే పొగాకును పండించాలన్నారు. ఉత్తమ యాజమాన్య పద్ధతుల ద్వారా మంచి నాణ్యమైన పొగాకును మాత్రమే పండించాలన్నారు. రాబోయే పంటకాలానికి ఉత్పత్తి నియంత్రణ అవసరమని తెలిపారు. బ్యారన్‌లు , పొలాలు కౌలుకు అధిక ధరలకు తీసుకోవడం వలనతీవ్రంగా నష్టపోతారని తెలియజేశారు. పొగాకు బోర్డు పొగాకు రైతుల సంక్షేమానికి కావాల్సిన అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పొగాకు వేలం నిర్వహణాధికారి జి.రాజశేఖర్, రైతు సంఘ నాయకులు జి.నరసపనాయుడు, ఎ.జనార్ధన్‌నాయుడు, పొగాకు బోర్డు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## సర్పంచులకు పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ తరగతులు



**ఉదయగిరి,ఆగస్టు 13,ప్రభాతవార్త :** ఉదయగిరి మండలంలోని గండిపాలెం ంచులకు పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమంలో భాగంగా మూడో రోజు చెత్త నుండి సంపద సృష్టించే కార్యక్రమాన్ని శిక్షణ తరగతులను నిర్వహించారని ఎంపీడీవో డి.ఈశ్వరమ్మ తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఇంటి నుండి పొడి చెత్తను తడి చెత్తను కచ్చితంగా సేకరించాలని తెలిపారు.అలా సేకరించిన చెత్తతో వర్మి కంపోస్టు లాంటి రైతులకు ఉపయోగపడే పదార్థాలను తయారుచేసి సంపద సృష్టించి పంచాయతీలకు వినియోగించుకోవాలని తద్వారా స్వలంబన దిశగా గ్రామపంచాయతీలు తయారవుతాయని ఆర్థికంగా కూడా మెరుగ్గా ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు అయిన అమర్నాథ్ రెడ్డి నాగూర్ బి శిల్ప కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండండి




**ఉదయగిరి,ఆగస్టు 13 ,ప్రభాతవార్త :** ఉదయగిరి మండలంలోని మేకపాటి రాజ మోహన్ రెడ్డి డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాల మీద నషా ముక్త్ భారత్ అభియాన్ అనే కార్యక్రమం ద్వారా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉదయగిరి ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనా రెడ్డి విద్యార్థులు మాదకద్రవ్యాలు లాంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని అలాంటి సంస్కృతిని ప్రోత్సహించే ఎవర్ని కూడా చట్టం ఉపేక్షించిందని తల్లిదండ్రులను సంతోష పెడుతూ బాధ్యతగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు.జీవితంలో ఏ మార్పులు వచ్చిన అవి విద్యార్థి దశ నుండే ప్రారంభం అవుతాయని విద్యార్థి దశలోనే పునాది మంచిగా ఉంటే నిర్మాణాత్మకంగా ఉంటుందని అన్నారు.ఉదయగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ వి.గిరిబాబు ఆదేశాల మేరకు ప్రతి కాలేజీలలో స్కూల్లలో గ్రామాలలో మాదకద్రవ్యాల మీద ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రచారం చేయడమే కాకుండా మాదకద్రవ్యాల రవాణాను కఠినంగా అణిచివేస్తామని గంజాయి లాంటి పదార్థాలు ఎవరైన సేవించిన విక్రయించిన పట్టుపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎల్వి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగకు ఘన స్వాగతం పలికిన ఉదయగిరి ఎమ్మార్పీఎస్ నాయకులు




**ఉదయగిరి,ఆగస్టు 13,ప్రభాతవార్త :** ఎస్సీ వర్గీకరణ కోసం 30 సంవత్సరాల నుండి నిరంతరంగా పోరాడుతూ పట్టు వదలని విక్రమార్కుడి లాగా ఎస్సీ వర్గీకరణ చేసి తన జాతి మేలు కొరకు అహర్నిశలు పాటుపడి నాయకుడు అంటే ఇలా ఉండాలని ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ కు హైదరాబాదులో వేలాది ఎమ్మార్పీఎస్ నాయకులు అభిమానులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.ఢిల్లీ నుండి తిరిగి వచ్చిన మందకృష్ణ మాదిగను జాతి కోరుకున్న నాయకుడు అని కొనియాడారు.ఉదయగిరి నియోజకవర్గంలోని ఉదయగిరి మండలం నుండి ఎమ్మార్పీఎస్ నాయకులు బకీరు జాషువా బెజవాడ గురవయ్య గొల్లపల్లి శ్రీను తదితర నాయకులు అత్యధిక సంఖ్యలో మాదిగ బిడ్డలను తీసుకెళ్లి మందకృష్ణ మాదిగ కు కృతజ్ఞతగా సూచికంగా ఆయనకు ఎదురు వెళ్లి ఘన స్వాగతం పలికారు.రాబోయే రోజుల్లో వర్గీకరణ వల్ల మాదిగ జాతి మరింత అభివృద్ధి చెంది మాదిగ బిడ్డలు ఆర్థికంగా నిలబడతారని తన జాతి బాగుపడుతుందని కొనియాడారు.

## బాలికల గురుకుల పాఠశాలలో గడ్డిమందు స్ప్రే



**ఆత్మకూరు,ఆగస్ట్13,ప్రభాతవార్త :** ఆత్మకూరు ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాలలో కొత్తగా ఎన్నికైన స్కూల్ పేరెంట్స్ కమిటీ చైర్మెన్ ఉదయగిరి బాలకృష్ణ తన సొంత నిధులతో స్కూల్ ఆవరణలో గడ్డిమందు కొట్టించారు. ఈకార్యక్రమంలో 20వ వార్డు కౌన్సిలర్ సూరా భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికల రెసిడెన్షియల్ స్కూల్‌కు అవసరమైన పనులన్నింటిని దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్ళి పనిచేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో పులిగొర్ల వెంకటసుబ్బయ్య, ఆకుల నాగరాజు, ముక్కు వెంకట్రావ్ తదితరులు పాల్గొన్నారు.

## సిసిరోడ్ల పనులు పరిశీలించిన డిఇ



**జలదంకి,ఆగస్ట్13,ప్రభాతవార్త :** జలదంకి మండలం 9వ మైలులో నిర్మాణంలో వున్న సిమెంటురోడ్లను పంచాయతిరాజ్ డిఇ వేణుగోపాలరెడ్డి మంగళవారం పరిశీలించారు.స్థానిక అరుందతి కాలనీలో 9.50 లక్షలతో నాలుగు రోడ్ల పనులు చేపట్టివున్నారు.ఈసందర్భంగ నాణ్యతను కూలంకుషంగ చూశారు.పనులు మంచిగ చేయాలని ఎక్కడకూడ నిర్లక్షానికి తావివ్వకుండ చూడాలని స్పష్టంచేశారు.జరుగుతున్న తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం అగ్రహారం గ్రామ సచివాలయం సమీపంలో చేపడుతున్న లింక్‌రోడ్,అలాగే స్మశాన స్థలంలో షెడ్, బ్రాహ్మణక్రాక పొలాలకు వెళ్ళే మార్గంలో గుడ్లదొన రోడ్‌నుంచి దేవరపల్లి రమణారెడ్డి పొలం వరకు చేపట్టిన గ్రావెల్‌రోడ్‌ను కూడా ఈసందర్బం డిఇ పరిశీలించారు.త్వరగ పూర్తిచేసి ప్రజలకు సౌకర్యవంతంగ వుండేల చూడాలని సూసించారు.ఈకార్యక్రమంలో ఎఇ వాణి తదితరలు వున్నారు.

## ఆత్మకూరుకు ఆనం రాక నేడే



**ఆత్మకూరు,ఆగస్ట్13,ప్రభాతవార్త :** రాష్ట్ర దేవాదాయ , ధర్మాదాయ శాఖామంత్రి, ఆత్మకూరుఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి బుధవారం ఉదయం 10.30గంటలకు ఆత్మకూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో జరిగే మండల సర్వసభ్య సమావేశానికి హాజరవుతాయని మంత్రి క్యాంప్ కార్యాలయ ప్రతినిధులు తెలిపారు.

## విద్యార్ధులకు వకృత్వ పోటీలు



**బుచ్చి ఆగష్టు 13 ప్రభాతవార్త** విద్యార్ధులలో క మ్యూనికేషన్ స్కిల్స్ పెంచేందుకు కట్టుబడిపాళెం మెయిన్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్ధులకు వకృత్వ పోటోలు నిర్వహించారు.ఈ కార్యక్రమా నికి నిర్వాహకులుగా ఆంగ్ల ఉపాధ్యాయులు ఉమా మహేశ్వరరావు వ్యవహారించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పిల్లల యొక్క స్పీకింగ్ స్కిల్స్ చాలా అద్భుతంగా ఉన్నాయని వీరు ఇలానే స్కిల్స్ ను అభివృద్ధి పరచుకున్నట్లు అయితే వారి కమ్యునికుషన్ స్కిల్స్ పెరిగి భవిష్యత్తులో ఎంతో ఎత్తుకు ఎదుగుతారని అశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల విద్యార్ధుల తల్లిదండ్రులు, విద్యాక మీటి చైర్మన్ ప్రధానోపాధ్యాయులు పివికె ప్రసాద్‌రావు, సహోపాధ్యాయులు రమాదేవి పాల్గో న్నారు. ఈకార్యక్ర ్మాన్ని నిర్వహించిన పోలిరెడ్డి పల్లి ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు ఉమామహేశ్వరని ప్రధానో పాధ్యాయులు ప్రశంసించారు. విజేతలకు చైర్మన్ బహుమతి ప్రధానం చేశారు.

## సిఐని కలిసిన కలిసిన డాక్టర్ వింజం దొరసానమ్మ ట్రస్ట్ సభ్యులు



**ఆత్మకూరు,ఆగస్ట్13,ప్రభాతవార్త :** ఆత్మకూరు సర్కిల్ ఇన్స్ పెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరిం చిన జి.గంగాధర్‌రావ్‌ను మంగళ ్వారం ఆత్మకూరుకు చెందిన డా క్టర్ వింజం దొరసానమ్మ చారిట బుల్ ట్రస్ట్ సభ్యులు మంగళవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన్ను శాలువాలు తో సత్కరించి పుష్పగుచ్చం అంద జేశారు. తమ ట్రస్ట్ తరపున చేస్తున్న సేవా కార్యక్రమాలను ఆయనకు వివరించి తమసహాయ సహకారాలు ఎప్పుడుటుంటాయన్నారు. డాక్టర్ కుమార్ , తోడేటి అశోక్, ఆదియాదవ్,రహీం,హయత్‌బాషా పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులకు మండల ప్రత్యేకాధికారులు నియామకం

**నెల్లూరు అర్బన్, ఆగస్టు 13, ప్రభాతవార్త** జిల్లాలో ఈ నెల 16 వ తేది నుండి జరగనున్న రెవెన్యూ సదస్సులకు మండలానికి ఒక ప్రత్యేక అధికారిని నియమి స్తూ జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ఉత్తర్వులు జారీ చేశారు. రెవె న్యూ,భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా 16వ తేదీ నుండి సెప్టెం బరు 30వ తేది వరకు జిల్లా వ్యా ప్తంగా రెవెన్యూ సదస్సులను నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఆ మేరకు గ్రామాల్లో సదస్సుల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించడంతో పాటు రెవెన్యూ సదస్సులను విజ యవంతం చేయాలని ప్రత్యేకాధికారులను కలెక్టరు ఆదేశించారు. ఈ మేరకు రెవెన్యూ సదుస్సల రిపోర్టును ప్రతిరోజూ జిల్లా కలెక్టరేట్‌కు, సిసిఎల్ఎకు పంపాలని సూచించారు.

## వైభవంగా గణపతి పూజ



**కోవూరు,ఆగస్టు 13 ప్రభాతవార్త:** కోవూరులోని శాంతినగర్ 4వ వీధిలో నూతనంగా నిర్మా ణం చేసిన షిరిడీ సాయిబాబా మందిర ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా మంగళవారం ప్రాత: కాలమునే ఆగమపం డితులు శ్రీమాన్ బృందావనం శ్రీనివాసులు దీక్షితులు ఆధ్వ ర్యంలో ఆగమణ శాస్త్ర ప్రకా రం గణపతి పూజ, పుణ్యా హ వాచనం, వాస్తుహోమం కార్యక్రమాలను సాంప్ర దాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రుత్వికులు అంకురార్పణ, యాగశాల ప్రవేశం జలాదివాసం కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నూతనంగా దేవాలయ నిర్మాణానికి నిర్మాణ దాతలుగా అనుపల్లి నవీన్‌రెడ్డి, మృదుల దంపతులు, కలికి ప్రేమ్ చరణ్‌రెడ్డి, దీప దంపతులు వ్యవహారించారు.చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు పాల్గొన్నారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు,ఆగస్టు 13 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాం జనేయ స్వామి దేవస్థానంలో మం గళవారం ప్రాత:కాలమునే స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలు సాంప్రదాయ బ ద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలు చేపట్టారు. పల్లకి సేవ కార్యక్రమాలను కన్నుల పం డువగా నిర్వహించారు. అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకుమార్ స్వామి, భక్తులు ఉన్నారు.

## జాతిపిత విగ్రహాన్ని శుభ్రం చేసిన బిజెపి నేతలు



**బుచ్చి ఆగష్టు 13 ప్రభాతవార్త** 76 వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని బిజెపి పిలుపు మేరకు హర్‌ఘర్ తిరంగాలో భాగంగా స్వతంత్ర సమర యోధులు విగ్రహాలను శుభ్రం చేయమని పిలుపు నిచ్చారు. బుచ్చిరెడ్డిపాళెం బిజెపి మున్సిపాల్టీ అద్యక్షులు రామిశెట్టి మోహన్ ఆద్వర్యంలో రాజ్‌కిషోర్ సమీపంలో ఉన్న జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహాన్ని కడిగి శుభ్రం చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిది ,గా భారతీయ జనతాపార్టీ నమామి గంగే రాష్ట్ర ప్రముఖ్ మిడితల రమేష్ పాల్గొన్నారు. మాట్లాడుతు కేంద్రం సూచనల మేరకు ఈకార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తె లి పారు.బిజెపి జిల్లా కార్యదర్శి కాసాశ్రీనివాసులు, మం డల కార్యదర్శలు గాదంశెట్టి సురేష్, కోనం శ్రీనివా సులు, ఓబిసి మోర్చ మండల ప్రధాన కార్యదర్శి నీలం వెంకటేశ్వర్లు, ఆటో యూనియన్‌నాయకులు శ్రీనివాసులు ,కార్యకర్తలు పాల్గోన్నారు.

## తహసిల్దారును కలిసిన బిజెపి నేతలు



బుచ్చి ఆగష్టు 13 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం తహసిల్దారు అంబటి వెంకటేశ్వర్లును బిజెపి మండలాదృక్షులు గండి రఘురామయ్య, బిజెపి జిల్లా అధికారప్రతినిధి గంజం పెంచలప్రసాద్,బిజెపి మైనార్టీ మోర్చ జిల్లా అద్యక్షులు షేక్,ఖాదర్ బాషా,మండల ప్రధాన కార్యదర్శి పెజ్జాయి కృష్ణారెడ్డి, ఓబిసి మోర్చ మండల అద్యక్షులు అల్లం మస్తానయ్య,ఓబిసి మోర్చ మండల ప్రధాన కార్యదర్శి గుంజి మల్లికార్జున,మినగ్లు గ్రామ బిజెపినాయకులు చింతంపంటి శేఖరయ్య, తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు. కట్టుబడిపాళెం పంచాయితీలోని పురందరపురం గ్రామంలో రైతులు నివాస గృహాలకు సాగు భూములను ఇచ్చి పునరావాసం కింద పురందరపురం గ్రామానికి రావడం జరిగిందని తెలిపారు.ఈ సమస్య పరిష్కారం కావడం లేదని ఈవిషయాన్ని ప్రత్యేకంగా చొరవ తీసుకొని పరిష్కరించాలని కోరారు.

## సంగంలో హర్‌ఘర్ తిరంగ ర్యాలీ



**సంగం ఆగష్టు 13 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సంగంలో హర్‌ఘర్ తిరంగ కార్యక్రమంలో భాగంగా మువ్వన్నెల జెండాను పట్టుకొని ర్యాలీ నిర్వహించారు.ఎంపిడిఒ కార్యలయం నుండి ఎంపిడిఒ గోపి, ఈఒపిఆర్‌డి అప్పాజి,పంచాయితీ కార్యదర్శులు ఈ ర్యాలీ నిర్వహించారు. అందరు మువ్వన్నెల జెండాను చేతబూని ర్యాలీలో పాల్గోన్నారు.

## ప్రజల్లో బీసీజీ ఇంజక్షన్ పట్ల మరింత అవగాహన పెంచాలి

**కోవూరు,ఆగస్టు 13 ప్రభాతవార్త :** జిల్లాలో 60 సంవత్సరాలు దాటిన వృద్ధులు బీసీజీ వ్యాక్సినేషన్ వేసుకోవడం వలన వారిలో రోగనిరోధక శక్తి మరింత పెరుగుతుందని జిల్లా టీబీ, ఎయిడ్స్ క్షయ నివారణ అధికారి డాక్టర్ ఖాదర్‌వలి అన్నారు. కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన సూపరింటెండెంట్ , వైద్యులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీజీ వ్యాక్సినేషన్‌పై వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ప్రజల్లో మరింత అవగాహన పెంచేలా దృష్టి పెట్టాలన్నారు. జిల్లాలో ఉన్న 759 ఉపకేంద్రాల పరిధిలో ప్రతి సోమ, గురువారం రోజుల్లో 60 సంవత్సరాలు దాటిన వృద్ధులకు ఈ బీసీజీ వ్యాక్సినేషన్‌ను వేయడం జరుగుతుందన్నారు. ఈ సామాజిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగుల్లో ఈ బీసీజీ వ్యాక్సినేషన్‌పై మరింత అవగాహన కల్పించేలా వైద్యులు తగు చొరవ తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఆస్పత్రిలో వచ్చే రోగులకు మరింత మెరుగైన సేవలు అందించేలా వైద్యులు తగు చొరవ తీసుకోవాలన్నారు ఆస్పత్రి ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటాచలపతి గౌడ్, వైద్యులు, ఉన్నారు.



## ల్యాబ్ సేవలు మరింత పెంచాలి

**కోవూరు,ఆగస్టు 13 ప్రభాతవార్త :** కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు సంబంధించి ల్యాబ్ సేవలను మరింత పెంచేలా టెక్నీషియన్లు తగు చొరవ తీసుకోవాలని జిల్లా క్షయ, టీబీ నివారణ అధికారి డాక్టర్ ఖాదర్‌వలి అన్నారు. కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న ప్రయోగశాలను మంగళవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సామాజిక ఆరోగ్య కేంద్రంలో రికార్డుల నిర్వహణ పారద ర్శ కంగా ఉండేలా తగు చొరవ తీసుకోవాల న్నారు. అదేవిధంగా ప్రభుత్వం నిర్దేశించిన వేళలు పాటిస్తూ విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఈ సందర్భంగా ఆయన సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఏయే సేవలు అందుబాటులో ఉన్నాయో నోటీస్ బోర్డులో డిస్‌ప్లే చేసేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటాచలపతి గౌడ్, డాక్టర్ సలావుద్దీన్, డాక్టర్ వంశీ, తదితరులు ఉన్నారు.



## యువతలో దేశ భక్తి పెంపోందించేందుకే హర్ ఘర్ తిరంగా

**రాపూరు,ఆగస్టు13ప్రభాతవార్త** యువతలో దేశ భక్తి పెంపోందించేందుకు హర్ ఘర్ తిరంగా వంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడు తాయ నిరాపూరు మండల టిడిపి ఆధ్యక్షుడు దందోలు వెంకటేశ్వర రెడ్డి తెలిపారు. మంగళవారం యంపీడీఓ కార్యలయం సిబ్బంది,వివిధ శాఖల అధికారులు,విద్యార్ధులతో కలసి యంపీపీ కార్యలయం ఆవరణలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యంఇఓ జి.శ్రీనివాసులు మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా కార్యక్రమానికి ముందుజాతియ జెండాను కేవలం ప్రభుత్వ భవనాలపై మాత్రమే ఎగురవేసే వారమని స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలుఅయిన సందర్భంగా ప్రధానమంత్రి పిలువు మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటిపైనా జాతియ జెండాను ఎగరవేయాలని, ర్యాలీలు, పోటీలు,మారథన్ వంటి కార్యక్రమాలు నిర్వహించి ప్రజలలో దేశ భక్తి,ఐక్యమత్యం పెంపోందించేలా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. మండల విస్తరణాధికారిశ్రీనివాసర రావు మాట్లాడుతూ ప్రపంచంలో ఏ దేశంలో లేని యువత మన దేశంలో వుందని ప్రతి ఒక్క యువతదేశ భక్తిని పెంపోందించుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరు ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకోని ఉన్నత శిఖరాలకు చేరుకోవలన్నారు.మండల టిడిపి ఆధ్యక్షుడు దందోలు వెంకటేశ్వర రెడ్డి,యం.ఇ.ఓ 2 జిలానీ, బాలికల ఉన్నతపాఠశాల వ్యాయావ ఉపాధ్యయురాలు విజయ కుమారి, యంపీడీఓ కార్యలయం జూనియర్ సహాయకారాలు ఉదయిని ,పంచాయితీ కార్యదర్శులు చెంచయ్య, అనల్పా, మండల కార్యలయం సిబ్బంది, విద్యార్ధులు తదితరులున్నారు.



## సమాజంలో అసమానతలు తొలగించేందుకు చదువే మార్గం

నెల్లూరు,ఆగస్టు13 ప్రభాతవార్త-విద్య సమాజంలో నెలకొన్న కుల, ఆర్ధిక, అసమాతలను తొలగించాలంటే విద్యార్ధులందరూ బాగా చదువుకుని అభివృద్ధి చెందాలని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ పేర్కొన్నారు. 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం నగరంలోని స్దానిక ప్రభుత్వ మోడల్‌స్కూల్, కాలేజీలోని విద్యార్ధులకు జనసేన పార్టీ ఆద్వర్యంలో వ్యాసరచన పోటీలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యను అందిపుచ్చుకుని విద్యార్ధులు ఉన్నత స్దానికి చేరుకోవాలన్నారు. నగరంలో ఉచిత విద్యను అందిస్తున్న మెడల్‌స్కూల్ జిల్లాకే గర్వకారణమన్నారు. ఎందరో మహనీయుల త్యాగఫలం నేడు అనుభవిస్తున్న స్వేచ్ఛావాయువులని, అమరుల త్యాగాలను స్మరించుకుంటూ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఓ పండుగలా నిర్వహించాలన్న తమ పార్టీ అధినేత, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ సూచనలతో నేడు విద్యార్ధులకు ఈ పోటీలను నిర్వహించటం జరిగిందన్నారు. ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన చిన్నారులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతోపాటూ నగదు బహుమతులు అందింస్తామన్నారు. ఎందరోమహానుబావులు ఇలాంటి ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఉన్నత స్దితులకు చేరుకున్నారని, వీరిని స్ఫూర్తిగా తీసుకుని మిగిలిన విద్యార్ధులు అభివృద్ధి చెందాలన్నారు. అనంతరం విద్యార్ధులకు పోటీలు నిర్వహించిన విజేతలను ఎంపిక చేశారు. విజేతలకు ఈనెల15న స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా బహుమతులు అందించటం జరుగుతుందని తెలిపారు. ఈ పోటీల నిర్వహణకు సహకరించిన వారికి దన్యవాదాలు తెలిపారు.అలాగే ఈ పాఠశాలల్లోని సమస్యలను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, తమ పార్టీ జాతీయ మీడియా ప్రతినిధి వేములపాటి అజయ్ కుమార్ ల దృష్టికి తీసుకువెల్లి పరిష్కరించేందుకు కృషిచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ప్రశాంత్‌గౌడ్, మౌనేష్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్ధులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

**రాపూరు,ఆగష్టు13ప్రభాతవార్త**ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్ధులకు నాణ్యమైన బోజ నాన్ని అందించాలని రాపూరు మండల విద్యాశాఖాధికారిగుండవోలు శ్రీనివాసులు మద్యాహ్నా బోజన నిర్వాహకులకు సూచించారు. మంగళ వా రం ఆయన రాపూరు పంచాయితీలోని మల్లమ్మగుంటలోని ప్రాథమిక పాఠశాలలో మద్యాహ్నా బోజనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి బోజనా న్ని,కూరలనుపరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విద్యార్ధులకు ప్రభుత్వం సూచించిన మెనూ మేరకు నాణ్యతతో కూడిన భోజనాన్ని అందించాలన్నారు. బోజనం చేసే సమయంలో పరిశుభ్రత పాటించాలన్నారు. ఆగష్టు 15న స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు పాఠశాలను సుందరంగా అలంకరించి స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దోరసానమ్మ, ఉపాధ్యాయుడు రాపూరు శ్రీనివాసులు,మద్యాహ్నాబోజన నిర్వాహకురాలు,పాఠశాలఆయా తదితరులున్నారు.



## ప్రతి ఇంటిపైన జాతీయ జెండా ఎగరవేయాలి

**నెల్లూరు, ఆగష్టు13ప్రభాతవార్త,వైద్యం** నెల్లూరు నగరంలోని సంతపేట మోడల్ ఆదర్శ ప్రభుత్వ పాఠశాల నందు మంగళవారం ఉదయం 10 గంటలకు ప్రధానమంత్రి నరేంద్రమోడి పిలుపు మేరకు రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరీ సంతపేట మండలాద్యక్షులు బాస్కర్ ఆద్వర్యంలో మోడల్ హైస్కూల్ నందు అజాదిక అమృత మహోత్సవం వేడుకల్లో భాగంగా హర్‌ఘర్ తిరంగా యాత్రను 5 మంది విద్యార్దులతో స్కూల్ ప్రాంగణం నుండి సంతపేట ములుమూడి బస్టాండ్ గుప్తాపార్కు, నారాయణరావుపేట, పరిసరాల్లో యాత్ర ను దేశభక్తి పరవశంతో ప్రతి ఇంటిపై జెండా జెండా ప్రతి పౌరుడు చేతిలో జెండాతో వందే మాతరం భారత్‌మాతాకి జై అనే నినాదాలతో కొనసాగింది. సుశిక్షితులైన ఉపాధ్యాయులు, క్రమశిక్షణ కలిగిన విద్యార్ధులు,బిజెపి కార్యకర్తలు హర్‌ఘర్ తిరంగా యాత్రను జయప్రదం చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్‌కుమార్, మహిళా మోర్చ అద్యక్షరాలు కరణం సుభాషిని, మహిళా మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, గంటా విజయశ్రీ,మండల అద్యక్షులు చెంచులు రెడ్డి,చిన్నబజార్ పూర్వపు మండల అద్యక్షులు మారెం కృష్ణా, బిజెవైఎం పూర్వపు ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్,జిల్లా బిజెపి నాయకులు ఇరిగేంద్ర, బిజెపి నాయకురాలు సిహెచ్ వి పద్మావతి, సుజాత, బిజెపి నాయకురాలు,ప్రదీప్ పాల్గోన్నారు.

